# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక 31
5-8-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# ఎన్టీఆర్ పాదుకలు ఏ అల్లుడు మోస్తాడో?

(హైదరాబాదు వృత్తాంతం)

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు జాతీయ రాజకీయాలకు వెళ్తే, రాష్ట్రంలో తెలుగుదేశం వ్యవహారాలు నిర్వహించే దెవరు? ఏ ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకచోట చేరినా, తప్పనిసరిగా వస్తున్న ప్రశ్న ఇది. అసెంబ్లీ ఆవరణంలో, పార్టీంతో నిమిత్తంలేకుండా ఇప్పుడందరూ చర్చిస్తున్న విషయమూ ఇదే!

ఎన్. టి. రామారావుకు ముఖ్యమంత్రిత్వంపై మోజు సడలింది. తన స్థాయికి, అంతస్తుకు ఇది తగిన పదవి కాదని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఎందువల్లనో ఆయనలో మొదటినుంచి తాను కారణజన్ముడనన్న మూఢాభిప్రాయం ప్రగాఢంగావుంది. తన జాతకంలో దేశాన్ని పరిపాలించే అదృష్ట సూచనలున్నాయని ఆయన నమ్మకం. అందువల్లే ఎప్పటికప్పుడు ఎందరెందరో హితైషులు వారించినా ఆయనకు ప్రధాని పదవిపై మమకారం చావలేదు.

తన కోరిక తీరేందుకు ఇదే సరైన సమయమని ఆయన భావన. దేశంలో కాంగ్రెస్‌పట్ల పెరుగుతున్న వ్యతిరేకభావం, క్షీణిస్తున్న రాజీవ్‌పలుకుబడి ఆయనలో ఆశలు రేకెత్తిస్తున్నాయి. అందువల్లే ఎన్టీఆర్ దిన



చర్యలో జాతీయ రాజకీయాల పరిశీలన, వాటిపై చర్చలు, సమావేశాలు ఒకభాగమై పోయాయి. విశ్వామిత్ర నిర్మాణ సన్నాహాలుకూడా మొదలౌతున్నాయి. ప్రతిపక్షాల ఉమ్మడికూటమి నాయకత్వంపై వి. పి. సింగ్, దేవీలాల్ వంటి నాయకుల ధోరణి ఆయన్ను కలవరపరుస్తున్నా, వచ్చే ఎన్నికలలో అత్యధిక పార్లమెంట్ సభ్యులుగల పార్టీగా తెలుగుదేశం ఆవిర్భవిస్తుందని, అప్పుడు అందరూకలిసి తన నాయకత్వాన్ని శిరసావహించక తప్పదని ఎన్టీఆర్ విశ్వాసం.

ఈ నేపథ్యంలో, రాష్ట్రరాజకీయాలలో వారసుడెవరన్న విషయంపై ఊహాగానాలు జరగడం సహజం. పార్లమెంట్ ఎన్నికలు ముగిసేంతవరకు, అంటే ఇంకా ఒకటి ఒకటిన్నర సంవత్సరంవరకు ముఖ్యమంత్రి పదవిని ఆయన త్యజించే అవకాశంలేదు. అయితే ప్రతిపక్షాల ఐక్యతా ప్రయత్నం విఫలమై, స్వంతంగా భారతదేశం స్థాపించవలసిన పరిస్థితి ఏర్పడితేమాత్రం రానున్న రెండు మూడు నెలల్లోనే ఆయన దేశపర్యటనకు బయల్దేరే అవకాశంవుంది. ఎన్నికలకు చాలా ముందుగానే, 1982 లో ఆంధ్రపర్యటన చేసినట్లుగా, దేశమంతా తిరిగి ప్రజలలో సాన్నిహిత్యం పెంచుకోవాలని ఎన్టీఆర్ తలంపు. ఒకవేళ అది అలస్యమైనా, జాతీయ నాయకులతో చర్చలు, సంప్రదింపులు; ఇతర ప్రాంతీయ పార్టీలతో సర్దుబాట్లువంటి వాటికోసం ఆయన



ఎక్కువకాలం ఢిల్లీలో గడపవలసిన అవసరం ఏర్పడుతుంది. విశ్వామిత్ర చిత్రం షూటింగ్‌కోసం హిమాలయాలకు వెళ్లాల్సి వుంటుంది. ఈ పరిస్థితులలో ఇక్కడి వ్యవహారాలను ఎవరో ఒకరికి అప్పజెప్పివెళ్లక తప్పదు. ఆ ఒక్కరూ ఎవరన్నదే ఇప్పటి సమస్య.

ఏ కారణంచేతనో, ఇటీవల కొంత కాలంగా ఎన్టీరామారావు ఏ తెలుగుదేశం నాయకుడ్నీ తనకు దగ్గరగా రానివ్వడం లేదు. ఇదివరకు చంద్రబాబునాయుడు ఒక్కడైనా ఆయననిర్ణయాలను ప్రభావితం చేస్తుండేవాడు. మహానాడు తర్వాత ఆయనా దూరమైపోయాడు. పిలిస్తేతప్ప అబిడ్స్‌కు వెళ్ళడంలేదు; వెళ్ళినా అంటీ ముట్టనట్లు మాట్లాడివచ్చేస్తున్నారు. ఎన్టీఆర్‌కు ఆయనపై విశ్వాసం సన్నగిల్లిందో లేక ఆయనే ఎన్టీఆర్‌పట్ల విరక్తి పెంచుకున్నారో తెలియదు.

వెంకటేశ్వరరావుకు మంత్రిపదవి ఇచ్చినా, తోడల్లుడిపలె ప్రభుత్వ వ్యవహారాలలో తలదూర్చే చనువు తీసుకోలేకపోయారు. మంత్రులందరిలో ఒకడిగా తప్ప, ముఖ్యమంత్రి అల్లుడనే ప్రత్యేకతను నిలబెట్టుకోలేకపోతున్నారు. చంద్ర

—తరువాత 7 వ పేజీలో


## నెల్లూరు - రాధా థియేటర్‌లో



హౌస్‌ఫుల్ కలెక్షన్లతో
సింహపురి ప్రేక్షకుల, మహిళాదరణతో
విజయవంతముగా నడుస్తున్న 3 వ వారం
నటభూషణ శోభన్‌బాబు సమర్పించు

బావామరదళ్ళు నిర్మాత రాశీమూవీ క్రియేషన్స్ వారు
అందించిన మరో కుటుంబ కథాచిత్రము.
శోభన్‌బాబు, సుహాసిని, రాధ, గౌతమి మొ॥ నటించిన

## భార్యాభర్తలు

నిర్మాత : యం. నరసింహారావు   దర్శకత్వం : కె. మురళీమోహనరావు

ప్రతిరోజు 4 ఆటలు
ఉదయం 11-45 గం॥ మధ్యాహ్నం 2-45 గం॥
సాయంత్రము 6-30 గం॥ రాత్రి 9-45 గం॥
గమనిక : అన్నిక్లాసులకు టిక్కెట్లు స్త్రీలకు పోను మిగిలినవి
పురుషులకు యివ్వబడును.

లలితాశంకర్ ఫిలింస్-నెల్లూరు

## మీరు బెంగుళూరు వస్తే-

సాగర్‌ను సందర్శించడం మర్చిపోకండి

కుటుంబ సమేతంగా రండి!

మా ఆదరాభిమానాలు చవిచూడండి !!

అసలు సిసలైన

### ఆంధ్రా శాకాహార-మాంసాహార భోజనం

షడ్రసోపేతంగా మీ విందుకు సిద్ధం.

SAGAR Hotel

# సాగర్

## బార్ & రెస్టారెంట్

ఫామిలీలకు ప్రత్యేక A/c. రూమ్ కలదు.

### కపాలి థియేటర్ ఎదురుగా

బస్ స్టాండుకు అతిదగ్గరలో

48, యస్. సి రోడ్, బెంగుళూరు-560 009

ఇప్పుడు ప్రత్యేక

### రూఫ్ గార్డెన్ బార్

సౌకర్యంతో

TRUPTY ADVERTISERS.

# నిర్యాణం



అందరికీ ఆప్తుడు, నా తండ్రి

## వంగల్లు రంగారెడ్డిగారు

తోటపల్లిగూడూరు.

అకస్మాత్తుగా 1-8-88 తేది సోమవారం
స్వర్గస్థులైనారు. వారి ఉత్తరక్రియలు

14-8-88 తేది ఆదివారం శిలాప్రతిష్ఠ
15-8-88 తేది సోమవారం శిలోద్వాసన

నెల్లూరు, ఆచారివీధిలోని మా స్వగృహమునందు జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

-వంగల్లు శ్రీనివాసులురెడ్డి